పత్రికాప్రకటన కాకినాడ, 10.9.2018

జిల్లాలో ప్రభుత్వ పారిశ్రామిక ప్రోత్సాహక విధానాల కనుగుణంగా 15 పరిశ్రమలకు 48 లక్షల 20 వేల విలువైన ప్రోత్సాహకాలను అందించామని జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు.

సోమవారం మద్యాహ్నం జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ మల్లికార్జున అధ్యక్షతన ఆయన చాంబరులో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ విండో విధానం క్రింద వివిధ పారిశ్రామిక అనుమతుల కొరకు జిల్లాలో ఈ యేడు ఇప్పటి వరకూ 861 ధరఖాస్తులు అందగా వీటిలో 836 ధరఖాస్తులను నిర్ధిష్ట గడువులోపు ఆయా అనుమతులు జారీ చేయడం జరిగిందన్నారు. 7 ధరఖాస్తులు తిరష్కరణకు గురికాగా, మరో 18 ధరఖాస్తులు గడువులపునే పరిష్కారానికి ఆయా శాఖల పరిశీలనలో ఉన్నాయన్నారు. జిల్లాలో 15 పరిశ్రమలకు 48 లక్షల 20 వేల మేరకు పెట్టుబడి రాయితీలు, వడ్డీ తిరిగి చెల్లింపు, విద్యుత్ టారిఫ్ రాయితీలు, పావలా వడ్డీ రాయితీ అంశాల క్రింద ప్రోత్సాహకాలు అందించామన్నారు. ఇందులో ఎస్‌సి ఎస్‌టి పారిశ్రామిక వేత్తలకు చెందిన 5 పరిశ్రమలకు 18 లక్షల మేరకు లబ్ది చేకూరిందన్నారు.

ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏపి పటేల్, ఎల్‌డియం బివి సుబ్రమణ్యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)